
# కాంగ్రెస్‌కు నై.. కాసానికి జై



**బీసీలపై వివక్షత చూపుతున్న కాంగ్రెస్ నేతలను నమ్మేది లేదు**

**బీసీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కే తమ మద్దతు అంటున్న బీసీ నేతలు**

కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే బీసీలు అధోగతి పాలవ్వడం ఖాయమని బీసీ సంఘాలు హెచ్చరిస్తున్నాయి. కాంగ్రెస్ హయాంలో బీసీలపై కొనసాగిన వివక్షతను ఈ సందర్భంగా బీసీ నేతలు గుర్తు చేస్తున్నారు. ఎన్నికల్లో ఓటు బ్యాంకుగా మారడం తప్పితే.. రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సాకుతో కాంగ్రెస్ నేతలు తమ అహంకారపూరిత మాటలతో బీసీల ఐక్యతను దెబ్బతీసే కుట్రలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కులహంకారంతో మాట్లాడుతున్న నేతలకు వత్తాసు పలికితే రాబోయే రోజుల్లో బీసీ వర్గాలకు ఎదురయ్యే పరిస్థితులు ఇప్పుడే కండ్ల ముందర కదలాడుతున్నాయని ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల్లో బీసీల సత్తా చూపిద్దామని పిలుపునిస్తున్నారు. బీసీల ఐక్యతకు కృషి చేస్తున్న బీసీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు బీసీలంతా మద్దతుగా నిలిచి గెలిపించుకుంటే బీసీలోని అన్ని కులాలకు సముచిత న్యాయం జరుగుతుందని పేర్కొంటున్నారు. **- రంగారెడ్డి, ఏప్రిల్ 23 (నమస్తే తెలంగాణ)**

### బీసీ నేత గెలుపునకు కృషి చేయాలి



చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తాం. కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి బీసీల సత్తా చాటుతాం. ఎన్నికల సమయంలో బీసీలను పావులుగా వాడుకొని అధికారం దక్కించుకుంటున్న నాయకులకు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెబుతాం. అందుకు ప్రతి బీసీ బిడ్డ ఓ సైనికుడై బీసీ నాయకుడి గెలుపునకు కృషి చేయాలి.

**-వెంకటేశ్ ముదిరాజ్, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్**

### అహంకారులకు ఓటుతో బుద్ధి చెప్పాలి



బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ బీసీలకు తగు న్యాయం చేసేందుకు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు అధికంగా సీట్లు కేటాయించడం సంతోషంగా ఉన్నది. అగ్రకులాల నేతలు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారు. అహంకారంతో మాట్లాడే నాయకులకు ఓట్లతో బుద్ధి చెప్పాలి. బీసీలు ఐక్యతను చాటి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలి.

**- రాజు, నారాయణదాస్‌గూడ గ్రామం, చేవెళ్ల మండలం**

### బీసీలకు అండగా నిలువాలి..



చేవెళ్ల పార్లమెంట్‌లో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న బీసీ నాయకుడు కాసాని జానేశ్వర్ ముదిరాజ్‌కు బీసీలందరూ మద్దతు తెలుపాలి. బీసీ అభ్యర్థిని గెలిపిస్తే పార్లమెంట్‌లో తమ సమస్యలు పరిష్కారమవుతాయి. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి రెండుసార్లు రెడ్డీలకు అవకాశం ఇచ్చి గెలిపిస్తే పార్టీలు మారారు. అలాంటి వ్యక్తులు మళ్లీ పోటీ చేస్తున్నారు. వారికి ఓటు ద్వారా బీసీలు బుద్ధి చెప్పాలి.

**- ఆనేగౌని సంధ్యాదామోదర్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ, కందుకూరు**

### కాసాని విజయం ఖాయం..



పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై గులాబీ జెండాను ఎగురవేస్తాం. బీఆర్ఎస్ పార్టీలో కేసీఆర్ ఎంపీ టికెట్ ఇచ్చి గెలిపిస్తే పార్టీలు మారారు. రంజిత్‌రెడ్డి, విశ్వేశ్వర్‌రెడ్డిలను నమ్మి మోసపోవద్దు. కాసాని జానేశ్వర్ గెలుపు ఖాయం. కాంగ్రెస్, బీజేపీ నేతలు బీఆర్ఎస్ పార్టీపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, కేంద్రంలో బీజేపీ ప్రజలను మోసం చేసింది. ఇంటింటికీ తిరిగి బీసీ నేత కాసాని విజయం కోసం కృషి చేస్తాం.

**- సామ ప్రకాశ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, కందుకూరు**

### బీసీల ఓట్లే అధికం ..



బడుగు బలహీన వర్గాలను అణగదొక్కేందుకు కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాల్సిన సమయం వచ్చింది. ఎన్నికల్లో వెనుకబడిన వర్గాల అభ్యర్థులకు అండగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉన్నది. కేసీఆర్ బీసీ వర్గానికి చెందిన కాసానికి చేవెళ్ల ఎంపీ టికెట్ ఇచ్చి గౌరవించారు. కాంగ్రెస్ వక్రబుద్ధికి గుణపాఠం చెప్పాలి. బీసీల ఓట్లే అధికంగా ఉన్నాయి.

**- అనిల్, బురాన్‌పల్లి, వికారాబాద్**

### బీసీలం మరింత బలపడుతాం ..



జనాభాలో బీసీల శాతం ఎక్కువగా ఉన్నా బీసీలకు సరైన న్యాయం జరుగడంలేదు. చేవెళ్ల గడ్డపై బీసీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటే బీసీలం మరింత బలపడుతాం. ఎన్నో ఏండ్లుగా బీసీలను ఓటు బ్యాంకుగానే చూస్తూ తక్కువ శాతం జనాభా ఉన్నవారు రాజ్యాధికారం చేపడుతున్నారు. ఈసారి ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకొని బీసీల సత్తా చాటుదాం.

**- అనిల్, వికారాబాద్**

### బీసీల గళం వినిపించాలి



బీసీల గళం పార్లమెంటులో వినిపించేందుకు ఒక మంచి అవకాశం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కల్పించారు. చేవెళ్ల పార్లమెంటు జనరల్ స్థానంలో బడుగు వర్గాల గొంతుకగా, బీసీ కులాలన్నింటినీ ఒకే తాటిపైకి తీసుకువచ్చిన కాసాని జ్ఞానేశ్వర్‌ను బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడం సంతోషకరం. పార్లమెంటు పరిధిలోని మెజార్టీ బీసీ ఓటర్లు అభ్యర్థికి మద్దతు ప్రకటించాలి.

**- పి.మాణిక్యం, మాజీ ఎంపీటీసీ, మిట్టకోడూర్, పరిగి మండలం**

### బీసీలు ఐక్యతను చాటాలి..



బీసీలంతా ఐకమత్యంతో ముందడుగు వేసి భవిష్యత్‌లో రాజకీయంగా రాణించాలి. మరింత ఐక్యతను చాటి పార్టీలకతీతంగా వెనుకబడిన వర్గాల అభ్యర్థులను బలపరచాలి. చేవెళ్ల పార్లమెంటు స్థానాన్ని బీసీ బిడ్డ కాసానికి బీఆర్ఎస్ ఇవ్వడం హర్షణీయం. ఇతర ఏ పార్టీలూ ఈ వర్గాన్ని గుర్తించలేదు. ఎన్నికల్లో బీసీలంతా బీసీ సామాజిక వర్గానికి చెందిన కాసానిని అధిక మెజార్టీతో గెలిపించుకుని సత్తా చాటుదాం.

**- జిల్లా గణేశ్, పద్మాశాలీ సంఘం నేత**

### తగిన గుణపాఠం చెప్పాలి



బీసీలంతా ఐక్యంగా ఉండి పార్లమెంటు ఎన్నికల్లో సత్తా చాటాలి. బీసీలను హేళనగా మాట్లాడుతున్న వారికి తగు గుణపాఠం నేర్పాలి. రాజకీయాల్లో రాణించాలంటే బీసీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థికి అండగా నిలువాలి. బీసీల ఐక్యతపై కాంగ్రెస్ నేతలు చేస్తున్న ప్రకటనలకు దీటుగా సమాధానం చెప్పాలి.

**- ఎల్లం నాయుడు**

### బీసీల సత్తా చాటుదాం..



బీసీల ఓట్లను తమ నాయకుడికే వేసి బీసీల సత్తా చాటుదాం. బీసీలను తక్కువ చేసి మాట్లాడుతున్న వారికి ఓటుతో బుద్ధి చెబుతాం. బీసీలను గుర్తించి చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థిగా బీసీల ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు టికెట్ ఇవ్వడం చాలా సంతోషం. బీసీలకు బీఆర్ఎస్ నేత కేసీఆర్ రాజకీయాల్లో సముచితస్థానం కల్పించారు. బీసీలందరం ఏకమై బీసీ నాయకుడిని గెలిపించుకుందాం.

**- అశోక్‌గౌడ్, పెద్దేముల్ గ్రామం**

### భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం..



చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌ను రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం. బీసీ సామాజిక వర్గానికి ఎంపీ టికెట్ ఇచ్చిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీలకు పెద్దపీట వేశారు. కాసానిని గెలిపిస్తే సామాజికంగా బీసీలకు న్యాయం జరుగుతుంది. బీసీ నాయకుడు కాసానికి ఓటు వేసి గెలిపించుకోవాలి.

**- ఎడ్ల రామచంద్రి, పెద్దేముల్ గ్రామం**

### కలిసికట్టుగా బీసీ నేతను గెలిపించాలి..



వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి టిక్కెట్‌ను బీసీ సామాజిక వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు కేటాయించింది. ఇన్నాళ్లు అగ్రవర్గాలకు చెందిన నాయకుల గెలుపు కోసం బీసీ నేతలే అహర్నిశలు శ్రమించారు. ఇప్పుడు అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా బీసీ నాయకుడిని చేవెళ్ల గడ్డ నుంచి ఎంపీగా గెలిపించుకోవాలి. ప్రత్యేకంగా బీసీ నేతలు రాజకీయాలను పక్కనబెట్టి విజయమే లక్ష్యంగా పనిచేయాలి. ఐక్యతను చాటి విమర్శకులకు బుద్ధి చెప్పాలి.

**- అంతారం నరేశ్‌కుమార్, అధ్యక్షుడు, బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ**

### కుల అహంకారంతో బీసీల్లో చిచ్చులు..



బడుగు బలహీనవర్గాలకు వచ్చిన అవకాశాలన్నీ గెలుపు దిశగా సాధించేందుకు ఐక్యతగా ముందుకు సాగాలి. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మోహన్‌రెడ్డి లాంటి నాయకులు చాలా గ్రామాల్లో తమ కుల అహంకారంతో బీసీల్లో చిచ్చులు రేపుతూ ఓట్ల రాజకీయాలు చేస్తుండ్రు. చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గంలోని పల్లెల్లో అగ్రవర్ణీయులు కులాల మధ్య గొడవలు సృష్టించి ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు యత్నిస్తుండ్రు. ఇప్పుడు బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు ఓటువేసి గెలిపించుకొని తమ బలాన్ని నిరూపించుకోవాలి.

**- కుమార్, మణికొండ**

### బీసీలతోనే అన్ని వర్గాల సంక్షేమం..



పార్లమెంటు ఎన్నికల్లో బీసీలందరూ ఒకే వేదికగా నిలువాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా బీసీల ఐక్యతపై కొందరు అసత్య ఆరోపణలతో ఓటు బ్యాంకు రాజకీయాలు చేయాలని చూస్తున్నారు. బీసీలు పార్లమెంటులో అడుగుపెడితే మరింత అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమం సాధ్యం. ప్రతిఒక్కరూ కంకణబద్ధులై పనిచేసి కాసాని జ్ఞానేశ్వర్ విజయానికి కృషి చేయాలి.

**- ఆర్.శ్రీశైలం, పరిగి మండల బీసీ యువత ఉపాధ్యక్షుడు**

# కాసాని విజయం సాధించడం ఖాయం

## నామినేషన్ ర్యాలీలో బీఆర్ఎస్ నేతలు

మణికొండ, ఏప్రిల్ 23: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని మాజీ ఎంపీపీ తలారి మల్లేశ్‌ముదిరాజ్ అన్నారు. బీఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని నామినేషన్ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు మణికొండ నుంచి బైక్‌లు, కార్లలో రాజేంద్రనగర్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్‌షోకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అనంతరం మల్లేశ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అహంకారానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధమైయ్యారన్నారు. బీసీ నేత, బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకునేందుకు బీసీలంతా ఐక్యమైయ్యారన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో కనివిని ఎరగని రీతిలో జ్ఞానేశ్వర్ విజయం సాధించడం ఖాయమన్నారు. అన్ని వర్గాల ప్రజల మద్దతు బీఆర్ఎస్‌కే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అతారం నరేశ్, మణికొండ మున్సిపల్ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, పార్టీ అధ్యక్షుడు శ్రీరాములు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్‌షోలో పాల్గొన్న మాజీ ఎంపీపీ తలారి మల్లేశ్ ముదిరాజ్, మణికొండ బీఆర్ఎస్ నాయకులు

### నామినేషన్ ర్యాలీలో బీఆర్ఎస్ శ్రేణులు

బండ్లగూడ,ఏప్రిల్ 23: చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా మంగళవారం నామినేషన్ వేసేందుకు కాసాని జ్ఞానేశ్వర్ భారీ ర్యాలీతో బయలు దేరి వెళ్లారు. ఈ కార్యక్రమానికి బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అంతారం నరేశ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున బయలు దేరి వెళ్లారు.



కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా నామినేషన్ ర్యాలీకి బయలు దేరిన బీఆర్ఎస్ శ్రేణులు

## 'ఓటు హక్కును వినియోగించుకోవాలి'

మణికొండ, ఏప్రిల్ 23: ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకొని సమసమాజాన్ని నిర్మించాలని సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యూకేషన్ అండ్ ఎలక్ట్రోల్ పార్టిసిపేషన్(స్వీప్) నోడల్ అధికారి, బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. పార్లమెంట్ ఎలక్షన్–2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఐ ఓటు ఫర్ ష్యూర్ అనే థీమ్‌తో మంగళవారం నార్సింగి మున్సిపల్ పరిధిలోని కమ్యూనిటీహాల్‌లో ఎస్‌హెచ్‌జీ సభ్యులకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలందరూ.. కుటుంబ సభ్యులు, కాలనీ సభ్యులు ఓటు హక్కును వినియో గించుకునేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఓటింగ్ శాతాన్ని గతంలో కంటే పెంచాలన్నారు. నూతన ఓటర్లను చైతన్యవంతం చేయాలన్నారు. ప్రలోభాలకు గురికాకుండా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేశ్, ఏడీఎంసీ ఉమేశ్, టీఎంసీ స్వామి, ఆర్‌పీలు, మహిళలు పాల్గొన్నారు.









## కొనసాగుతున్న సర్వే..

జూబ్లీహిల్స్,ఏప్రిల్23: తక్కువ పోలింగ్ నమోదైన పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఎన్నికల సిబ్బంది సర్వే కొనసాగుతోంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 329 పోలింగ్ స్టేషన్‌లలో అతి తక్కువ పోలింగ్ నమోదైన 215 పోలింగ్ స్టేషన్‌లను గుర్తించిన అధికారులు పోలింగ్ తక్కువగా నమోదవడానికి గల కారణాలను విశ్లేషిస్తున్నారు. ఇందుకుగానూ ఇంటింటి సర్వే ముమ్మరం చేశారు. సెక్టోరియల్ అధికారుల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో ఓటర్లను తాజా ఓటరు జాబితాతో సరిపోలుస్తున్నారు. జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఆయా పూర్తిస్థాయి సర్వే చేపడుతున్న సిబ్బంది ఆయా చిరునామాల్లో సంబంధిత ఓటర్లు ఉన్నారా అని పరిశీలిస్తున్నారు.

## ఓటు వేయడంలో ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలి

**పీడబ్ల్యూడీ ఓటర్లకు ఇంటి వద్దకే వాహనాలు, వీల్ చైర్లు**

**జూబ్లీహిల్స్ ఏఆర్ఓ, సికింద్రాబాద్ ఆర్డీఓ దశరథ్ సింగ్ రాథోడ్**



జూబ్లీహిల్స్, ఏప్రిల్ 23 : పీడబ్ల్యూడీ ఓటర్లు ఓటు వేయడంలో ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని.. పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్‌లకు వచ్చేందుకు వారికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని జూబ్లీహిల్స్ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్, సికింద్రాబాద్ ఆర్డీఓ దశరథ్ సింగ్ రాథోడ్ పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మంగళవారం యూసుఫ్‌గూడ సర్కిల్‌లో వందశాతం ఓటింగ్ సాధించేలా 'స్వీప్' కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యూసీడీ డీపీఓ, నోడల్ ఆఫీసర్ వెంకటకిషన్‌రావుతో కలిసి పర్సన్‌విత్ డిజేబుల్ ఓటర్లకు 'సక్షం' యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఆర్ఓ రాథోడ్ మాట్లాడుతూ.. పోలింగ్ డే రోజు పోలింగ్ స్టేషన్‌లకు వచ్చేందుకు 'సక్షం' యాప్‌లో నమోదు చేసుకున్న పీడబ్ల్యూడీ ఓటర్లకు వీల్‌చైర్లు, ప్రత్యేక వాహనాలను ఇంటివద్దకు పంపిస్తామన్నారు. ప్రతి ఒక్క ఓటరు పోలింగ్‌లో పాల్గొని వందశాతం ఓటింగ్ నమోదు చేసేందుకు కృషి చే యాలని.. అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకోవడంలో స్ఫూర్తిగా నిలవాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్లు ప్రశాంత్, వెంకటయ్య, శ్రీనివాసరావు, ఆర్‌పీలు, వీఆర్‌పీలు, సిబ్బంది పాల్గొన్నారు.


**PUBLIC NOTICE**

Under instructions from my client Mr. Anil Kumar Agarwal, I have to inform to the General Public that my above said client is intending to purchase in HUDA approved lay out plot No.5, admeasuring 200 sq.yards in Sy.No. 145 and 146, situated Upperpally village, Rajendranagar Mandal, and Municipality, Ranga Reddy District, bounded by: North: 45' road, South: plot No.4, East: 10' wide pathway, West: plot No.5 from Mr. Iftekhar Ahmed, son of Khaja Ahmed uddin, R/o Dilshad nagar colony, Mehdipatnam, Hyderabad, Telangana State for valuable sale consideration.

Therefore, the general public are hereby informed that if any person or persons have got any right, title, interest over the above said property should contact the undersigned within seven days from the date of this publication, failing which my client will proceed with sale transaction by paying the entire sale consideration and thereafter no claims of whatsoever nature will be entertained and the rights of any third parties will be deemed to have been waived in favour of my above said client.

Sd/- **I.RAMESH**
B.Corn, L.L.M
ADVOCATE
**CHAMBERS AT:** 'Sri Sai Nilayam", 9-1-19/48, Vinayak Nagar, Langer House, HYDERABAD-500008.
**Mobile: 9246546715**

**IN THE COURT OF THE HON'BLE I ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT L.B.NAGAR**
I.A.No. 1089 of2023
In
OS No. 489 of 2022

Between:-
Palakonda Ramulu And another
... Petitioners/ Plaintiffs
And
Palakonda Ramchandraiah And others
... Respondents / Defendants
Smt. Indiramma and others
... Respondents/Proposed Defendant Nos.31 to 49

To
**R-32. Smt.Arunamm.a, D/o. Narayana, Aged about 48 years, Occ; Housewife, R/o.H.No.5-37, Old·Bazar, Near Jamma Masjid, Jadcherla - 509 301.**
**R-33 Smt.Swarnalatha, D/o. Narayana, Aged about 46 years, Occ; Housewife, R/o. H.No. 5-37, Old Bazar, Near Jamma Masjid, Jadcherla - 509 301**
**R-45 Smt.Kolla Yamuna @ Marri Yamuna, W/o. Harish Kolla, & D/o.Srinivas Rao, Aged about 32 years, Occ: Housewife, R/ o.Flat No.408, Sai Brudavan Apartment, Manikonda, Hyderabad**
**.. Proposed Respondents N o.32, 33 and 45/ Proposed Defendants No.32, 33 and 45**

Take notice that the Petitioners/Plaintiffs in the above case filed the above Petition Under Order-1 Rule 10 r/w Sec.151 of C.P.C. & r/w Rule - 28 of C.R.P. against you and others for impleading in the above suit and the said Petition is stands posted to **07/06/2024** for your appearance and Counter if any. Hence, make it convenient to appear either in person or through an Advocate on the said date i.e. **07/06/2024** at 10.30 a.m., failing which the matter will be decided basing on the documents available on record.

(BY ORDER OF THE COURT)
Sd/- **M/s. Ponnam Ashok Goud, G.Sangamesh Goud, V.Bala Prasad, E.Raja Narsimha,** Advocates
Counsel for the Petitioners/Plaintiffs


## బంగారు ఆభరణాల బ్యాగు చోరీ

వెంగళరావునగర్, ఏప్రిల్ 23 : బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో బంగారు ఆభరణాలున్న బ్యాగ్ చోరీకి గురైంది. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. చందానగర్‌కు చెందిన హారిక అమీర్‌పేట్ బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఎస్‌డీఈగా ఉద్యోగ విధులు నిర్వహిస్తున్నారు. ఈనెల 22 సాయంత్రం ఐదు గంటల సమయంలో సీటు నుంచి ఒకటో అంతస్తులోని వాష్‌రూమ్‌కు వెళ్లారు. నాలుగు నిమిషాల తర్వాత తిరిగి వచ్చే సరికి తన టేబుల్‌పై ఉంచిన బ్యాగ్ కనిపించలేదు. బ్యాగులో నాలుగు బంగారు ఉంగరాలు, వెండి, రూ.3 వేలు, 4 డెబిట్ కార్డులు, డాక్యుమెంట్లు, బైక్ తాళాలు ఉన్నాయని పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పాస్టర్ ఇంట్లో సూట్‌కేసు మాయం

వెంగళరావునగర్, ఏప్రిల్ 23 : తాళం వేసి ఉన్న పాస్టర్ ఇంట్లో సూట్‌కేసు మాయమైన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ..బోరబండ కార్మికనగర్‌లో నివాసం ఉండే మామిడి సాల్మన్ ఇంట్లోని సూట్‌కేసులో రూ.50 వేలు, క్రెడిట్ కార్డులు, ఒరిజినల్ ఆర్‌సీ పుస్తకాలు, డాక్యుమెంట్లను దాచుకున్నారు. ఈనెల 19న మోతీనగర్‌లోని తన సొంతింటికి వెళ్లారు. రెండ్రోజుల తర్వాత ఇంటికి వచ్చి తాళం తెరిచి చూడగా..వంటింట్లో దాచిన సూట్‌కేసు కనిపించలేదు. గదులన్నీ వెతికారు..ఇల్లంతా చూసినా ఫలితం లేకపోవడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## దుకాణంలో అగ్ని ప్రమాదం

వెంగళరావునగర్, ఏప్రిల్ 23 : యూసుఫ్‌గూడ జానకమ్మతోట వద్ద ఫుట్‌పాత్ పక్కన ఉన్న జీహెచ్‌ఎంసీ నుంచి అద్దెకు తీసుకున్న షాపులో మంగళవారం అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు ఉవ్వెత్తున లేవడంతో నిల్వ ఉంచిన స్క్రాప్ కాలిబూడిదైంది. ప్రమాదం కారణంగా పొగలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది ఫైరింజన్‌తో వచ్చి మంటల్ని ఆర్పివేశారు.



బోరబండ వీకర్‌సెక్షన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేతలు

## పద్మారావుకు మద్దతుగా బీఆర్ఎస్ ప్రచారం..

ఎర్రగడ్డ, ఏప్రిల్ 23: ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ సూచన మేరకు సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావుకు మద్దతుగా బోరబండలో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. వీకర్‌సెక్షన్ బస్తీల్లో ఇంటింటికి వెళ్లి ప్రచారాన్ని నిర్వహించగా స్థానికుల నుంచి మంచి స్పందన వచ్చింది. నిరుపేదలు అధిక సంఖ్యలో ఉంటున్న వీకర్‌సెక్షన్ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని విధాలా అభివృద్ధి చెందిన అంశాలను ఉదాహరణలతో సహా పార్టీ నాయకులు స్థానికులకు వివరించారు. పద్మారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నేతలు ఎండీ యూసుఫ్, బాబూరావు, రహ్మత్, మల్లేశ్, స్వాతి, రజియా, దేవమణి, ముంతాజ్, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చక్కగా చదువుకోవాలి

మణికొండ, ఏప్రిల్ 23: విద్యార్థులు చక్కగా చదువుకున్నప్పుడే బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవచ్చునని మణికొండ మండల ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాంగ్యానాయక్ అన్నారు. పాఠశాలలో 2023–24 విద్యా సంవత్సరానికి గాను ఉత్తమ ఫలితాలు సాధించిన 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీచ్ ఫర్ ఇండియా ఎన్‌జీవోస్ సంస్థ ప్రతి రెండు సంవత్సరాలకు పాఠశాలకు ముగ్గురు ఉపాధ్యాయులను కేటాయించి విద్యార్థులకు బోధన కల్పిస్తున్నదన్నారు. ఇందుకుగాను రెండు సంవత్సరాలు కాలం ముగియడంతో ఎన్‌జీవో బోధకులు వర్షారాణి, అనురాధ, ప్రేమ్‌కుమార్‌లను పాఠశాల తరపున సన్మానించారు. 2024–25 విద్యా సంవత్సరానికి గాను మణికొండ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులకు విద్యాశాఖ మంజూరు చేసిందన్నారు.

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి



నారాయణగూడ వైఎంసీఏ చౌరస్తా వద్ద జై హనుమాన్ నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్తున్న భక్తులు

బంజారాహిల్స్, ఏప్రిల్ 23: హనుమాన్ జయంతి వేడుకలు ఖైరతాబాద్,రాజేంద్రనగర్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల్లో మంగళవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. హనుమాన్ ఆలయాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పూజలు నిర్వహించారు. బస్తీలు, కాలనీల్లో హనుమాన్ జయంతి ర్యాలీలు నిర్వహించారు. ఆ ప్రాంతాల్లో శోభాయాత్రల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారు.

- ఎర్రగడ్డ : బోరబండ బస్టాండ్‌లోని దేవాదాయ శాఖకు చెందిన హనుమాన్ ఆలయం, స్వరాజ్‌నగర్‌లోని హరిహర క్షేత్ర దేవస్థానం, సాయిబాబానగర్, ఎర్రగడ్డ తదితర ప్రాంతాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.
- హిమాయత్‌నగర్ : హనుమాన్ జయంతి సందర్భంగా హిమాయత్‌నగర్ డివిజన్‌లో బజరంగ్‌దళ్, హిందూ వాహినీ, ఆర్‌ఎస్‌ఎస్, పలు రాజకీయ పార్టీల నేతలు, కార్యకర్తలు, భక్తులు కాషాయ జెండాలను చేత పట్టుకొని జై హనుమాన్. జైజై హనుమాన్ అని నినాదాలు చేస్తూ శోభయాత్ర నిర్వహించారు. ఈస్ట్ జోన్ డీసీపీ గిరిధర్‌రావు, సుల్తాన్‌బజార్ ఏసీపీ శంకర్, నారాయణగూడ పీఎస్ సీఐ చంద్రశేఖర్, పోలీస్ ఉన్నతాధికారులు, శోభయాత్రను పర్యవేక్షించారు.



- శంషాబాద్ రూరల్ : శంషాబాద్ మున్సిపాలిటీలో నిర్వహించిన హనుమాన్ జయంతి ర్యాలీని చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. శంషాబాద్ పట్టణంలోని హనుమాన్ దేవాలయం నుంచి శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్ మీదుగా సిద్ధాంతి హనుమాన్ దేవాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. శంషాబాద్ మండలంలో హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు.